నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 5 డిసెంబర్ 2025

జిల్లాలోనే ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దుతా

-మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత

పాలేరు డిసెంబర్ 04 (నినాదం): నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ ని జిల్లాలోనే మోడల్ ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత పేర్కొన్నారు. పంచాయతీలో గురువారం ఇంటింటా విస్రుతంగా ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ ని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పంచాయతీ ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి.ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని అన్నారు. ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే.పంచాయతీ ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి.ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని అన్నారు. ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే.నేలకొండపల్లి ని అన్ని రకాలు గా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు. స్థానిక ఆడబిడ్డ గా నేలకొండపల్లి లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల ను దశల వారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. తన గెలుపు కోసం అహర్నిషలు శ్రమిస్తున్న కాంగ్రెస్, టీడీపీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, యం. వెంకన్న, మైశా శంకర్.కడియాల నరేష్,మద్దినేని మహేష్, పావులూరి వెంకటేశ్వర్లు, అక్కినేని నాగేశ్వరరావు. గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

బైరి నరేష్ అరెస్టు అక్రమం

ఎంఎన్ఎస్ జిల్లా అధ్యక్షుడు నితిన్ గౌడ్

నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) : మూఢ నమ్మకాల నిర్మూ లన సంఘం జాతీయ వ్యవస్థాపకుడు డాక్టర్ "బైరి నరేష్ అరెస్టును నిజామాబాద్ మూడ నమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు బైరి నితిన్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. తెలంగాణ గద్వాల్ జిల్లా టౌన్ లో తన మిత్రుడు వివాహ కార్యక్రమానికి వెళ్లి మరో మిత్రుడు టీచర్ ఇంట్లో బైరి నరేష్ బస చేశారు. అయితే గత నెల 30న నరేష్ ను కలవడానికి పలు జిల్లాల్లో ఉన్న వివిధ ప్రాంతాల నుండి అభిమానులు, ఎంఎన్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు రావడంతో ఉదయం ఆరు గంటల సమయంలో గద్వాల్ పోలీసులు వచ్చి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. అరెస్ట్ దేనికి అడిగితే పోలీసులు మౌనం వహించారన్నారు. నరేష్ తన కారులో స్టేషన్ కు వస్తానని చెప్పి మా కారులో తీసుకెళ్తాం అంటూ వారి వద్ద మొబైల్ తో వీడియో తీస్తూ మమ్మల్ని ఎక్కడకి తీసుకెళు న్నారని అడగగా సమాధానం ఇవ్వక పోవడం రాజ్యాంగ విరుద్ధమని, దుర్మార్గమన్నారు. ఆయన ఉన్నత విద్యావంతులు పీహెచ్ డి స్కాలర్ పరిశోధకులు, ఉద్యమకారులు, మూఢ నమ్మకాలపై దాదాపు 30 సంవత్సరాలుగా పని చేస్తున్నారని ఆయనకు తగిన రక్షణ కల్పించాల్సిందిగా జిల్లా ఎంఎన్ఎస్ ప్రతినిధులు డిమాండ్ చేసారు. లేని పక్షాన ఉద్యమకారులు, ప్రజా సంఘాలు ఎం ఎన్ఎస్ లకు చెందిన అనుచరులు, వందలాది సంఘాల ప్రతినిధులు, వేలాది మంది సభ్యులతో రోడ్డెక్కి నిరసన తెలి యజేస్తామని హెచ్చరించారు. ఇకపై ఇలా జరగకుండా పోలీస్ హోమ్ శాఖ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ తగు చర్యలు తీసుకోవాలని మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బైరి నితిన్ గౌడ్ ఇతర ప్రతినిధులు కోరారు.

నగర మేరు సంఘం కార్యవర్గంకు ముగిసిన నామినేషన్లు

నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) : నిజామాబాద్ నగర మేరు సంఘం కార్యవర్గంకు గురువారంతో నామినేషన్ల ఘట్టం పూర్తయింది. ఈ నెల 5,6వ తేదీన నామినేషన్ల పరిశీలన, 7,8 నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 9న పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారన్నారు. 10వ తేది నుంచి 19 వరకు అభ్యర్థులు ప్రచారం, 21న ఎన్నికలు నిర్వహిస్తారని ఎన్నికల అధికారి సంగ సత్యవ్రత్ , ఎన్నికల అధికారులు బుర్ర సాయిబాబా, రాయల్ వార్ లక్ష్మీకాంత్, యెన్ను సూర్య ప్రకాష్ తెలిపారు. గురువారం హమాల్ వాడి తర్ప నుంచి సంయుక్త కార్యదర్శిగా తాళ్ళ శివకుమార్ తర్ప పెద్దలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ల కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హనుమంత్ రావు, కొట్టూర్ చంద్రకాంత్, గట్ల సత్యం, వెంకటేష్, ప్రసాద్, గట్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) : అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల ను పురస్కరించుకుని అవినీతి నిర్మూలన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అవిష్కరించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ శేఖర్ గౌడ్, ఎసిబి డిఎస్పీ శేఖర్ గౌడ్, ఇన్స్ పెక్టర్ నగేష్ లు కలిసి ఆవిష్కరించారు.అవినీతి నిరోధక శాఖ వారోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎసిబి డిఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా నుంచి దేవి రోడ్ చౌరస్తా వరకు విద్యార్థుల చేత ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ర్యాలీని ఉధయం 10 గంటలకు జండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు పాల్గొంటారని డిఎస్పీ తెలిపారు.

దేవరకొండను దత్తత తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్, నేను ముఖ్యమంత్రిని కోరతాం

సీఎం సభ స్థల పరిశీలన చేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 4 (నినాదం): ఈనెల 6న నల్లగొండ జిల్లా దేవరకొండలో ప్రజా పాలన.. ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన జరగనుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.గురువారం ఆయన నల్లగొండ జిల్లా దేవరకొండలో స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణంతో పాటు,సభా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ పేద వారికి బాసటగా నిలిచే ప్రభుత్వంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా పాలన సాగుతుందనీ, కొడంగల్ లాగానే వెనుకబడిన దేవరకొండను దత్తత తీసుకోవాలని, ఎమ్మెల్యే బాలు నాయక్,తాను ముఖ్యమంత్రిని కోరతామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

సురేందర్ రెడ్డి మరణం పార్టీకి తీలని లోటు

సంతాప సభకు హాజరైన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్

కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో (ఐలమ్మ ప్రాంగణం) లో వామపక్ష పార్టీలతో కలిసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు ఘనంగా సంతాప సభ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సెంటర్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి సభా అధ్యక్షతగా వ్యవహరించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దేవరాజన్, తెలంగాణ రాష్ట్ర వామపక్ష నాయకులతో కలిసి సభను ఉద్దేశించి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దేవరాజన్ మాట్లాడుతూ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.బండ సురేందర్ రెడ్డి రెండు దశాబ్ద కాలంగా పార్టీ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని సురేందర్ రెడ్డి ఆశయ సాధనకై నిరంతరం కృషి చేయాలని,రాష్ట్ర కమిటీకి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఇదే సుందరయ్య విజ్ఞాన కేంద్ర వేదికగా పార్టీ జాతీయ మహాసభలు నిర్వహించడంలో సురేందర్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని సురేందర్ రెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. భారతదేశంలో పేదరికంతో బాధపడుతున్న ప్రజల కోసం, ప్రజా సమస్యల ఎజెండగా భారతదేశం వ్యాప్తంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయస్థాయిలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సుభాష్ చంద్రబోస్ ఆశయాలు సాధనకై తెలం గాణ రాష్ట్ర కమిటీ కూడా భవిష్యత్తులో ప్రజా సమస్యల పైన నిరంతరం ప్రజల్లో ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఈ దోపిడిని ప్రజలకు వవరిస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటూ అనేక పోరాటాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ఎన్కౌంటర్ పేరుతో అనేక గిరిజన కుటుంబాలను చిత్ర హింస గురి చేస్తూ,సంఘవిద్రవ శక్తుల ముద్ర వేస్తూ మావోయిస్టులను ఆపరేషన్ కగారు పేరుతో ఎన్కౌంటర్లు చేస్తున్నారని కమ్యూ నిస్టు పార్టీలను ప్రజా సమస్యల పైన మాట్లాడకుండా చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే సరైన రీతిలో గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,సి.పి.ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి జె.వి చలపతి,సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి. సుందర రామరాజు, సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి, అన్వేష్,ఎస్.యు.సి.ఐ (సి) రాష్ట్ర కార్యదర్శి,సి హెచ్.మురహరి, సి.పి.ఐ (ఎం.ఎల్) రాష్ట్ర కార్యదర్శి, సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి, ప్రసాద్ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ రాష్ట్ర నేతలు ఆర్ వి ప్రసాద్, కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం): స్థానిక సంస్థల ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డు స్థానాలకు 3 విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చివరి విడత ఎన్నికల కొరకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో 3 విడతల ఎన్నికల కొరకు 87 జోన్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, మండల ప్రత్యేక అధికారులు, జోనల్ అధికారులు, నోడల్ అధికారులు, తహసీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, పోలీసు శాఖల సమన్వయంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో నిరంతరాయంగా అయ్యప్పలకు అన్నదానం

అయ్యప్ప దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు

జవహర్ నగర్, డిసెంబర్ 4 (నినాదం): మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షనుమాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు. కఠిన నిమయాల్లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉంది. దీన్ని ఎక్కడబడితే అక్కడ చేయరాదు. దీక్షలో ఉన్న భక్తులకు అన్నదానం చేయడానికి చాలా మంది ముందుకు వస్తారు. దీని వల్ల వ్యక్తిగత పనుల కోసం దూర ప్రాంతాల నుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భిక్ష చేసే అవకాశం కలుగుతుంది. ఇలాంటి భక్తులకు వివిధ నగరాలు, పట్టణాల్లో దాతల సహకారంతో ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నారు. జవహర్ నగర్ గ్రేటర్ హైదరాబాద్ బాలాజీ నగర్ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యం అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాత మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో ఏళ్లుగా సాగుతున్న ఈ కార్యక్రమం లక్షలాది భక్తులకు ఎంతో ఉపయోగపడుతుంది. గురువారం రోజున దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సహకరించిన దాతలు ,దేవేందర్ రెడ్డి ,ఉడుత సంతోష్, శ్రీమన్నారాయణ, సింగన బాలరాజుపటేల్, సోమాచారి, ఆలయ కమిటీ సభ్యులు, సేవకుకులు, చెన్నారెడ్డి, నర్సింగ్ కృష్ణ, పవన్, సంజయ్ ,వినయ్, తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్నేహితులను కలవడానికి వెళ్తున్నానని చెప్పి వ్యక్తి అదృశ్యం

జవహర్ నగర్, డిసెంబర్ 4 (నినాదం): స్నేహితులను కలవడానికి బయటకు వెళు న్నానని ఇంట్లో చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సైఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ రాజీవ్ నగర్ కాలనీలో దండిగ రమేష్ (32) స్రవంతి దంపతులు తమ పిల్లలతో నివాసముంటున్నారు. రమేష్ గత మూడు నెలలుగా పని పాట లేకుండా ఇంట్లోనే ఉంటున్నాడని ఈనెల రెండవ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు గబ్బిలాల పేటలో తన స్నేహితులను కలవడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిన అతడు తిరిగి రాలేదని అతని మొబైల్ కు కాల్ చేసినా స్పందన రావట్లేదని తెలిపింది. ఈ మేరకు అతని ఆచూకీ గురించి చుట్టుపక్కల వెతికినా, బంధువుల వద్ద వెతికినా తెలిసినా వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భార్య స్రవంతి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

షీ టీమ్ బృందం విద్యార్థులకు అవగాహన

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) వనపర్తి జిల్లా కేంద్రంలోనిమదర్స్ ల్యాప్ హైస్కూల్లో పోలీస్ విభాగం షీ టీం బృందం గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి సమాజంలోమహిళలపై, బాలికలపై జరుగుతున్న రకరకాల వేధింపులు, మహిళలు, బాలికలుఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించారు.నేటి కాలం యువత చెడు దారిలోకివెళ్లడానికి గల కారణాలు, అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే ఎలాంటిశిక్షలు పడతాయి, విద్యార్థులు చదువుకునే వయసులో ప్రేమ, ఆకర్షణ పేరుతో తమజీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారనే అనే అంశాలను పరిగణలోకి తీసుకొనివిద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కేంద్రం షి టీంసభ్యులు భవిత, భరోసా సెంటర్ సభ్యులు నాగలక్ష్మి, రాణి, ఎస్సై మహమ్మద్అమ్జద్ ఖాన్, ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్, ఉపాధ్యాయ బృందంపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రారంభించిన ఒక పోలీసువిభాగం షీ టీం అని, షి టీం అనేది మహిళల భద్రత కోసం, రక్షణ కోసం, మహిళలనువివిధ రకాల వేధింపుల నుండి రక్షించడం కోసం ఏర్పాటు చేయబడ్డదని అన్నారు.ఇది ఒక గొప్ప చట్టం అని, అమ్మాయిలు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగాఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని,ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని కోరారు.యువతకు చట్టాల గురించిసరిగా తెలియకపోవడం వల్ల చాలామంది తప్పులు చేస్తున్నారని, ఒకవేళ మనం ముందేచట్టాల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లయితే చాలావరకు నేరాలనుఅరికట్టవచ్చని చెప్పారు. అందులో భాగంగానే ఇటువంటి కార్యక్రమం నిర్వహించడంజరిగిందని అన్నారు. ఇప్పుడు విద్యార్థులు అనుభవిస్తున్న ప్రతి సుఖం వెనుకఎంతో మంది తల్లిదండ్రుల కష్టం, కన్నీళ్లు దాగి ఉన్నాయని, తల్లిదండ్రులఆశయాలను నెరవేర్చడం ప్రతి విద్యార్థి తమ అంతిమ లక్ష్యంగా పెట్టుకోవాలనిఅన్నారు. చివరగా షీ టీం, భరోసా కేంద్రం సభ్యులకు శాలువాలతో సన్మానించారు

ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన

దుద్దిల్ల శీను బాబు

మహదేవపూర్ డిసెంబర్ 4,(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాద ఫిల్లింగ్ స్టేషన్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు గురువారం ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిల్లింగ్ స్టేషన్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, సీనియర్ నాయకులు కట్కం అశోక్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం సమస్యలే నా ప్రధాన ఏజెండా

-సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య

వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 4 (నినాదం) : జనం సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తానని సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య అన్నారు. గురువారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పాలికే పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని బంగారయ్య అభ్యర్థించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి వారు మండల కేంద్రానికి ఆయా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. గతంలో మాదిరిగాకాకుండా ఒక ప్రణాళిక బద్ధంగా సమస్యల పరిష్కారానికి పనిచేస్తాననిచెప్పారు. ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజలు ఇబ్బందులు పడుతూ మండల కేంద్రానికి వెళ్తుంటారని, వారు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు. దీంతోపాటు గ్రామంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ప్రకారం ముందుకు వెళ్తానని చెప్పారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు తనకు తెలుసని, నేను పేద కుటుంబం నుండి వచ్చానని, నాకు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు తమను ఆదరించాలని, వారి ఆశలు, ఆశయాలను వమ్ము చేయకుండా పనిచేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో రోజు రోజుకు ప్రజలు అక్కున చేర్చుకుంటూ బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

మల్లూర్ డిసెంబర్ 04 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంజన్ రావు, డిప్యూటీ కమీషనర్ అఫ్ వరంగల్ మరియు శ్రీ వి. శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సజ్ ఆఫీసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ మరియు ఎక్సజ్ స్టేషన్ కాటారం పరిధిలో మలహార్ రావు మండలంలోని దుబ్బపేట, అడ్వాలపల్లి మరియు గాదాంపల్లి గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించి 3 కేసులు నమోదు చేసి 15 లీటర్ల నాటు సారాయి మరియు 20 కేజీల చక్కరను స్వాధీనం చేసుకుని 700 లీటర్ల చక్కర పానకంను ధ్వంసం చేయడం జరిగింది. నాటు సారాయి తయారు చేసినా, కలిగి వున్నా, రవాణా చేసిన, అమ్మిన చట్టం ప్రకారం కఠిన చర్యలు వుంటాయని తెలిపారు. బి. కిష్టయ్య, ఎక్సజ్ ఇన్స్పెక్టర్, కాటారం ఈ దాడులలో హెడ్ కాన్స్టేబుల్ రాంచందర్, కాన్స్టేబుల్ వెంకట రాజు, పాల్గొన్నారు.

శిల్పారెడ్డిని పరామర్శించిన రాగిరి మోహన్ రెడ్డి

కాప్రా, డిసెంబర్ 4 (నినాదం) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవి దేవతల పై చేసిన వాక్యలకు నిరసనగా రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం లో పోలీసుల దాడిలో శిల్పా రెడ్డి కి గాయాలు కావడం జరిగింది. నాచారం బీజేపీ నాయకులు శిల్పారెడ్డిని పరామర్శించడం జరిగింది. డివిజన్ బీజేపీ అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, ప్రకాష్ డివిజన్ బీజేపీ నాయకులు, పాదం వెంకటేష్, ఉదయకిరణ్ రెడ్డి, ఆనంద్ గుప్తా, నవీన్ గౌడ్, నవీన్ రెడ్డి, బాలు, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షతో ఆధ్యాత్మిక ఆనందం, మానసిక ప్రశాంతత

రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : అయ్యప్ప దీక్ష ఆచరించడం వల్ల ఆధ్యాత్మిక ఆనందం, మానసిక ప్రశాంతత కలుగుతాయని బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. గురువారం దీప్తి శ్రీనగర్ కాలనీలో మురళి గురుస్వామి ఆధ్వర్యంలో రాచమల్ల ప్రకాష్ గౌడ్ నివాసంలో రాచమల్ల ప్రకాష్ గౌడ్, వారి కుమారుడు రాచమల్ల సతీష్ గౌడ్ ల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజాలో బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మండల దీక్ష అనేది ఒక ఆధ్యాత్మిక సాధన అని, దీనిలో భక్తులు 41 రోజులు కఠినమైన నియమ నిష్ఠలతో పాటించడం ద్వారా మనసును పునీతం చేసుకుంటారని అన్నారు. అయ్యప్ప దీక్ష భక్తితో ఒక ముడి, శ్రద్ధతో మరోముడి వేసేదే ఇరుముడి అని, మాట జారకుండా మాటిమాటికీ అయ్యప్పను తలచుకోవడం, శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం, మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువే ఈ అయ్యప్ప దీక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో కబ్బీర్ కౌశల్ గురుస్వామి, స్వాములు టిప్పర్ శీను, బిజెపి సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్, ప్రవీణ్ స్వామి, దుమ్మాని బాలకృష్ణ, రాజు గౌడ్, మనోహర్, రాచమల్ల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

అల్వాల్,డిసెంబర్4(నినాదం): దత్తాత్రేయ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ లో శ్రీ విజయ వినాయక స్వామి దేవాలయాన్ని మర్రి మమతారెడ్డి, గౌతమ్ నగర్ కార్పొరేటర్ లిమేకల సునీత రాము యాదవ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం ఆరాధనలు చేశారు. ఈ కార్యక్రమంలో వారు భక్తులతో మాట్లాడి, సమాజంలో ఆధ్యాత్మికత, ఐక్యత, సానుకూల వాతావరణం పెంపొందాలని శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాలయాల అభివృద్ధి ద్వారా సమాజంలో సాంస్కృతిక విలువలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాగారంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

కీసర, డిసెంబర్ 4, (నినాదం): దత్తాత్రేయ జయంతి సందర్భంగా నాగారం ఓల్డ్ విలేజ్ లో దత్తాత్రేయ జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ శర్మ పంతులు, గణపురం గోపాల్ రెడ్డి, గణపురం కొండల్ రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి గౌడ్, మాదిరెడ్డి రాజిరెడ్డి పాల్గొనడం జరిగింది.

ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం): గోపాల్ పేట మండలం మన్నన్నూరు గ్రామ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎం.పుష్పలత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పుష్పలతతో పాటు మద్దిలేటి, బాలయ్య చేరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మూడవసారి మున్న నూరు గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించాలని కోరారు.నాయకులు సమన్వయంతో పనిచేసి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో నందిమల్ల అశోక్, రైతు సమితి అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ సర్పంచ్ శేఖర్, ఆనంద్, చంద్రశేఖర్, యాదగిరి, నాయకులు దేవర్ల. నరసింహ, నాగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్నా...సీఎం ఫోటో మార్చరా...?

నిద్రమత్తు వీడని వనపర్తి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

దసరా పండుగ నుంచి బయో కెమిస్ట్రీ

పరీక్షలకు తీవ్ర అంతరాయం

ప్రజాధనంతో వెచ్చించిన జనరేటర్ నిరుపయోగం

తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రంపై

అధికారుల పర్యవేక్షణ కరువు

బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్

డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) : వనపర్తి జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిద్రమత్తు వీడటం లేదని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు.గురువారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం వెనక వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉన్న తెలంగాణ డయాగ్నొస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్ ను జెఎసి నాయకులతో కలిసి సందర్శించారు. టీ హబ్ లో నెలకొన్న సమస్యలపై రాచాల విలేకరులతో మాట్లాడారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు టి హబ్ పై పూర్తిగా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా...నేటికీ ఇంకా కెసిఆర్, హరీష్ రావులతో కూడిన ఫ్లెక్సీనే టీ హబ్ ముందు పెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అంటే అధికారులకు లెక్క లేదా? లేక వివక్ష చూపుతున్నారా అని ఫైర్ అయ్యారు.టీ హబ్ వ్యవహారం చూస్తుంటే ప్రభుత్వాన్ని ప్రజల్లో బద్నాం చేయాలని టీ హబ్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కుమ్మక్కై చేస్తున్న కుట్రలా అనిపిస్తుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. హబ్ లో ఎంతో అధునాతన బయో కెమిస్ట్రీ యంత్రం చెడిపోతే నెలలు గడుస్తున్నా కూడా మరమ్మత్తులు చేయించడం లేదని, ఫలితంగా ప్రజలు, రోగులు వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు వైద్యుల వల్ల టీ హబ్ నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రూ.17 లక్షల ప్రజాధనం వెచ్చించి ఏర్పాటు చేసిన జనరేటర్ కూడా నిరుపయోగంగా మారిందని, ప్రస్తుతం సిటీ స్కానింగ్, ఎక్సరేలు తీయాలంటే ఉన్న జనరేటర్ సామర్థ్యం సరిపోవడం లేదన్నారు.కరెంటు పోతే టీ హబ్ లో సేవలు నిలిచిపోయే దుస్థితి నెలకొందని, తక్షణమే ఈ హబ్ లోని బయో కెమిస్ట్రీ యంత్రాన్ని మరమ్మత్తులు చేసి, టీహబ్ కు అవసరమైన సామర్థ్యం కలిగిన జనరేటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిత్రపటాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టరును కోరారు.స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఉన్న నియోజకవర్గంలోనే ఈ విధంగా వివక్ష చూపడం అధికారుల విధుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, రమేష్ గౌడ్, నరేందర్ సాగర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

శివారు మున్సిపాలిటీలకు మహర్దశ..

- **మహానగరంలోకి మున్సిపాల్టీల విలీనం..**
- **మారనున్న రూపు రేఖలు..**
- **మున్సిపాలిటీల బోర్డులను మార్చేశారు**

రాజేంద్రనగర్ డిసెంబర్ 4 (నినాదం): శివారు మున్సిపాలిటీలకు మహర్దశ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం మహానగరంలోకి మున్సిపాల్టీల విలీనంతో రూపు రేఖలు మారనున్నాయి. అధికారుల హోదాలు, విభాగాలు విస్తరిస్తాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలను శేరిలింగంపల్లి జోనల్లో విలీనం చేశారు. నార్సింగి కృష్ణమోహన్ రెడ్డి, మణికొండ శంకర్ ,బండ్లగూడ జాగిర్ శరత్ చంద్ర లు, శంషాబాద్ సుమన్ రావు ,డిప్యూటీ కమిషనర్ లు గా విధులు నిర్వర్తించారు. పాత మున్సిపాలిటీల బోర్డులను గురువారం మార్చేశారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ అంటూ బోర్డులను ఏర్పాటు చేశారు. జోనల్ కమిషనర్ తో పాటు ఆయా సర్కిల్ లలో అదనపు విభాగాలు ఏర్పాటుకు అధికారులు అన్ని విధాల కసరత్తు వేగవంతం చేస్తున్నారు. నార్సింగి, మణికొండ, శంషాబాద్,లో అదనంగా సర్కిల్ లలో ఏఎంసీ, టౌన్ ప్లానింగ్ ఏసీపి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎంట మాలజిస్ట్, సానిటరీ సెక్షన్లు, ఎలక్ట్రికల్, అర్బన్, యు బి డి వెటర్నరీ వంటి వివిధ విభాగాలు పనులు చేయనున్నాయి.

దళిత మహిళ అభ్యర్థిపై అక్కసు ఎందుకు.. ?

- **ఎమ్మెల్యే కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి**
- **మంగమల్లి ఎన్నికలే మీ అసమర్థతకు నిదర్శనం**
- **బీఆర్ఎస్ బలపరిచిన కర్రోళ్ల స్వప్న గెలుపు ఖాయం**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం): దళిత మహిళ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడంపై అక్కసు ఎందుకని, ఎమ్మెల్యే కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రె స్వామి, సర్పంచ్ అభ్యర్థి కర్రోళ్ల స్వప్న భాస్కర్, పెద్దింటి వెంకటేష్ ఇతర నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అసహనంతో కక్ష్య సాధింపు చర్యలకు దిగుతున్నాడని ఆయన మండిపడ్డారు. మండలంలో ఇప్పటికే రెండు గ్రామాల్లో సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జీర్ణించుకోలేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.దళిత మహిళ అయిన స్వప్న సాధారణ స్థానంలో పోటీ చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ చిన్న చూపు చూస్తోందని, ఇదే వారి దళిత ప్రేమయా అని ప్రశ్నించారు. స్వప్న భర్త భాస్కర్ ను సస్పెండ్ చేసి ఎన్నికలు పూర్తయ్యేవరకు గోపాల్ పేటలో ఉండొద్దని చెప్పడం అసహన రాజకీయాలకు పరాకాష్ట అని గట్టు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ సొంత గ్రామమైన మంగంపల్లి ఎన్నికలే మీ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ బలపరిచిన కర్రోళ్ల స్వప్న భాస్కర్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మామిండ్ల వీరయ్యపల్లి-నాగరాజుపల్లిలో..

బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల ఖరారు

నల్లబెల్లి, డిసెంబర్ 4(నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పోటీ మరింత ఉత్కంఠ రేపుతోంది. ఈ నేపథ్యంలో మామిండ్ల వీరయ్యపల్లి, నాగరాజుపల్లి గ్రామాలకు సర్పంచ్ అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం సోమవారం ప్రకటించింది. మామిండ్ల వీరయ్యపల్లి నుంచి యారా రేణుక మధుకర్ రెడ్డి, నాగరాజుపల్లి నుంచి గోనె శ్రీదేవిని పార్టీ అధికారిక అభ్యర్థులుగా ఖరారు చేసింది. ప్రకటన అనంతరం గ్రామాల్లో పార్టీ శ్రేణులు సమావేశమై అభ్యర్థులనుఅభినందించాయిఈ సందర్భంగా గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నాయకుల ప్రకటనతో రెండు గ్రామాల్లో ఎన్నికల వేడి మరింత పెరిగింది.

అభ్యర్థులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నాగరాజు పల్లి తండాలో పెద్దమ్మ తల్లి గుడి. జిపికి రెండు గుంటల భూమి, స్మశాన వాటిక. మరమ్మత్తులు బతుకమ్మ విగ్రహం ఇస్తానని హామీ ఇచ్చారు గ్రామ సమస్యలను పూర్తిగా అర్థం చేసుకునేవ్యక్తులమేము. నీటి సౌకర్యాలు,రహదారులు, డ్రైనేజ్, విద్యుత్, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ప్రజలు ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తాం అని తెలిపారు. ఇద్దరు అభ్యర్థులు ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటామని, గ్రామస్థుల సమస్యలను అధికారులు ముందుంచిపరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయం, గ్రామ పరిస్థితులు, అభ్యర్థుల సేవా కార్యకలాపాలను పరిగణలోకి తీసుకున్నామని స్థానిక బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గ్రామ స్థాయిలో ఆక్టివ్‌గా పనిచేసిన వారినే అవకాశమిచ్చే విధానాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు.

పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం కల్పించినందుకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి అభ్యర్థులు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ఇప్పటికే పలు సార్లు చర్చలు జరిపినట్లు వారు పేర్కొన్నారు.గ్రామాల్లో రాజకీయ చర్చలు

అభ్యర్థుల పేర్ల ఖరారుతో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం వేగం పుంజుకుంది. కుటుంబాలు, వర్గాలు, సంఘాలు మధ్య రాజకీయ చర్చలు రేగుతున్నాయి. వీధివీధికీ గుంపులుగా చర్చలు జరుగుతూ ఎవరి గెలుపు అవకాశాలు మెండో అంచనా వేయడంలో గ్రామస్థులు తలమునకలై ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభించాక ప్రచారం మరింత ఉత్సాహంగా సాగుతుందని భావిస్తున్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం): ఖిల్లా ఘణపురం మండలం మామిడి మాడ గ్రామంలో గురువారం పలు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు.ఇటీవల పొలం వద్ద ప్రమాదవశాత్తు క్రిందపడి గాయపడ్డ బోయ దేగల బుచ్చన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. బుచ్చన్న తో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన జాని మియా కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన భారతి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ సందర్భంగా భారతి మృతికి గల కారణాలను భర్త గోపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ గ్రామస్తులతో మాట్లాడి ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, లింగం, నరసింహారెడ్డి, దానయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

మండల విద్యాధికారి చంద్రశేఖర్

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4(నినాదం): సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మండల విద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు.గురువారం గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు కటకం నరేంద్ర చారి పదవీ విరమణ సన్మాన సభ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. ఏదుట్ల గ్రామంలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా కటకం నరేంద్ర చారి పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు. అంకితభావంతో పనిచేసిన నరేంద్ర చారిని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ గణేశ్ కుమార్, వీపనగండ్ల ఎంఈఓ నరసింహ, జిహెచ్ఎంలు రంగస్వామి, పాలెం భాస్కర్, రిటైర్డ్ జిహెచ్ఎం వెంకట్ శెట్టి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేనాచారి, ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, శ్రీనివాసులు, నాగరాజు, కృష్ణ, దర్శన్ కుమార్, రాజవర్ధన్, రాధ, లక్ష్మి, లతీఫ్, బుచ్చి రెడ్డి, అరుణ పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలి

పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం): రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశించారు.గురువారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డి.సి.ఎస్.ఓ.లు (జిల్లా పౌర సరఫరాల అధికారులు), డి.ఎం.సి.ఎస్.లతో కలిసి ధాన్యం కొనుగోలు పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని ఎన్‌బిసి హాల్ నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భీమ్యా నాయక్ వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైతుల ఖాతాల్లో కనీస మద్దతు ధర చెల్లింపులను ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోకి ధాన్యం అక్రమంగా ప్రవేశించకుండా నివారించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్ ధాన్యం యొక్క సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రబీ సీ.ఎం.ఆర్ డెలివరీల కోసం ఫిబ్రవరి వరకు గడువు పొడిగింపు లభించినందున, ఆ పురోగతిని కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్, డిఆర్‌డి ఓ ఉమాదేవి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ సిబ్బందికి రెండ విడత ర్యాండమైజేషన్...

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాలలోని 82 గ్రామ పంచాయతీలు, 712 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని పరిశీలకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.